18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 17 జనవరి 2025 | పేజీలు 10

## ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ :



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సాధన దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. 18న ఉదయం 9 గంటలకు పట్టణంలోని మున్సిపల్ కార్యా లయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళుల ర్పించడం జరుగుతుం దన్నారు. కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పివిఆర్ ఫంక్షన్ హాల్ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల తో పాటు మెగా రక్తదాన శిబిరాన్ని పట్టణ, మండలాల కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, అనుబంధ సంఘాలకు అధ్య క్షులు పాల్గొని విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఆ సబ్ రిజిస్ట్రార్ లక్కీ భాస్కర్!!




**373 సర్వేనెంబర్**

**4.70 ఎకరాలు**

- ఒకే డీల్ రూ. కోట్లు అకౌంట్ లోకి
- ప్రభుత్వ ఉద్యోగాన్ని ఖాతరు చేసి మంగళం
- వంద కోట్లు విలువైన నకిలీ ల్యాండ్ రిజిస్ట్రేషన్
- ఆస్తులు టచ్ చేస్తే ఆ నిఘా విభాగానికి దిమ్మ తిరగాల్సిందే
- భవిష్యత్తు విలాస జీవితానికి ముందే ప్రణాళికలు
- ఇది ఓ సామాన్య ఉద్యోగి అవినీతి అవతారాలు

**ఇటీవల విడుదలైన లక్కీ భాస్కర్ సినిమా చాలా మంది చూసే ఉంటారు. ఒక సామాన్య ఉద్యోగి తన ఉద్యోగాన్ని, జీవితాన్ని ఫణంగా పెట్టి ఏ విధంగా ఆర్థికంగా ఎదిగాడు అన్నది చక్కగా చూపించారు. అయితే అక్కడ ఆ సినిమాలో ఆయన చేసే ఉద్యోగం బ్యాంకు ఉద్యోగం. మరి ఇక్కడ ఈ కథనంలోని "లక్కీ భాస్కర్" ( ఈ చిరు ఉద్యోగికి మేము పెట్టిన ముద్దు పేరు ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీమ ప్రాంతంలో ఓ సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహించాడు. ఆ ఉద్యోగి విధులు ఏ స్థాయిలో నిర్వహించాడంటే తన ఉద్యోగం ఊడినా పర్వాలేదు ఒకే డీల్ .. లైఫ్ అలా సెటిల్ కావాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తరువాయి ప్రభుత్వ రీత్యా చిరు ఉద్యోగి అయిన విలాస జీవితం గడపడమే లక్ష్యంగా విభిన్నమైన అవినీతి అవతారాలు ఎత్తాడని తెలిసింది. ఆ అవినీతి అవతారాల్లో భాగంగానే చేయకూడని పనులు ఎన్నో చేసి లెక్కలేనన్ని రూ. కోట్లకు పడగలెత్తాడని తెలిసింది. అవినీతి సొమ్ముతో సీమలోని పలు ప్రాంతాల్లో విలాసవంతమైన భవనాలతో విలాస జీవితం గడుపుతున్నాడని సమాచారం.**

అనంతపురం, మేజర్ న్యూస్

03

ఒకే డీల్ రూ.కోట్లు అకౌంట్ లోకి లాటరీ కొనలేదు, లక్కు తగల్లేదు ఒక వక్ర ఆలో చనతో ఓ మతపరమైన ఓ పెద్దకు రూ.100 కోట్ల ల్యాండ్ తమ వారి వద్ద ఉందని చెప్పి, ఆ స్థలానికి సంబంధించిన దొంగ డాక్యుమెంట్లతో ఆ మతప రమైన పెద్దకు కుచ్చుటోపి పెట్టా డు

ఏకంగా ఆయన ఖాతాలోకి రూ.కోట్లు, మాన్యువల్‌గా మరిన్ని కోట్లు తన పరం చేసుకున్నాడు. అంతే ఇంకేముంది ఆ మతపరమైన పెద్ద తన వద్ద ఉన్నదంతా నల్లధనం అని గుర్తు ఎరిగి ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయడం మానే శాడు. కేవలం ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యం చుట్టూ తిరుగుతూ బతిమాలడం తప్ప ఏమి చేయలేక ఆఖరికి "నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక బృందానికీ పక్కా ఆధారాలతో కూడిన డాక్యుమెం ట్స్‌ను అందజేశాడు. ఇలాంటి మోసకారి ఉద్యోగులకు శిక్ష పడేలా చేయాలని తనలాంటివారు మరొకరు అన్యాయం కాకుండా చూడాలని ఆయన పత్రికను కోరిన తీరు చూసి తాము సైతం ఆశ్చర్యా నికి గురయ్యాము. ఇలా ఆ సబ్ రిజిస్ట్రా ర్ ఒక్క డీల్ లోనే ఏకంగా రూ.కోట్లు సంపాదించిన తీరు పరిశీలన చేస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మనదు.

### ప్రభుత్వ ఉద్యోగం బే ఖాతర్..

తాను జీవితంలో ఎంత సంపాదించాలి అనుకున్నాడో అన్ని కోట్లు ఈ ఉద్యోగి సంపాదించాడని తెలుస్తోంది. విచ్చలవిడిగా లెక్కలేనంత అక్రమ సొమ్ము తన



## అనిల్ ఖాతాలో.. మరో వరల్డ్ రికార్డ్

### అభినందించిన జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్

**పక్షుల రక్షణకు 1.40 లక్షల మానవ నిర్మిత గుళ్ళు ఏర్పాటు**

అనంతపురం, మేజర్ న్యూస్ :

పక్షుల రక్షణకు 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేసి అనంతపురం అనిల్ కుమార్ మరో వరల్డ్ రికార్డ్స్ సొంతం చేసుకు న్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న లు ఆయన సేవలను గుర్తించి ప్రత్యేకంగా అభినందించారు. పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేసి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కావడం అభినందనీ యమని

04

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి



**ఈనెల 16వ నుంచి ఫిబ్రవరి 15వ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురము మేజర్ న్యూస్:

జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలు-2025 పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమా దాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టు కున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చని, దేశంలో జనాభా ఎక్కువ అని, ఉన్న మౌలిక సదుపా యాల్లోనే ఎలా భద్రతగా ఉండవ చ్చు అనేదానిపై అందరికీ విస్తృతం గా అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చేపట్టాలన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదా రి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఈనెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించే దుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిలతో వాలం టీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు మద్యం సేవించి వాహ నం నడపడం, అధిక వేగంతో నడిపే వాహనాలను స్పీడ్ గన్ తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈనెల 22 నుంచి 23వ తేదీ వరకు

03



## తాడిపత్రి సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న తమిళనాడు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**ఆలయ నిర్మాణం పై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్న వారు**

**అత్యంత ప్రశాంత వాతావరణం ఉందంటూ కితాబు**

04

## గోపూజ చేసిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని ఆవుల తిప్పేపల్లి గ్రామం లో రమణ మహర్షి ఆశ్రమంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బుధవారం కనుమ సందర్భంగా మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా గోపూజ చేశారు. కార్యక్రమంలో భాగంగా గోశాలలో గోమాతలకు అర్చకులు వారితో ఆవు దూడకు పవిత్ర జలాలతో కాలి గెట్టిలను కడిగి శుద్ధిచేసి, నూతన వస్త్రాలు పూలమాలవేసి అర్చకుల వేదమంత్రాల మధ్య పూజ చేయడం జరిగినది. అనంతరం గోశాలలో గోవులకు,పశువులకు అరటి పండ్లు,బెల్లం వుంటలు,చెరుకు గడలను, చెరుకు ఆకులను నోటికి అందించి,నోరును తీపి చేయడం జరిగినది ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నూతన ఆలోచనతో ఆచరించి సహృదయంతో ముందుకు రావడం అర్చకులు వారు మిక్కిలి సంతోషంతో మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వరరెడ్డి ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో జరిపించడానికి ఆ దేవదేవుని కోరుకుంటూ ఆ దంపతులకు శేష వస్త్రాన్ని కప్పి ఆశీర్వదించి తీర్థప్రసా దాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా కనుమ రోజు గో పూజ చేయడం, ఆ గోవులకు నోరు తీపి చేయడం, దాన అందించడం, చాలా ఆనందంగా ఉంది. ఏడాది పొడవునా తమ కష్టంలో పాలు పంచుకునే పశువులను, శ్రమ కోర్చిన పశుపక్ష్యాదులకు ఇచ్చే గౌరవమే ఈ కనుమ. అందరి కష్టసుఖాలను పంచుకునే పర్వదినం ఈ కనుమ అని తెలిపారు. రైతన్నలు పూజించే పండుగ అంటూ తెలుగు ప్రజలందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో అంతిమ సంస్కారం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో నిర్మల హృదయ భవన్లో ఆశ్రయం పొందుతున్న మునిలక్ష్మి (65) అను వృద్ధ మహిళ మరణించడం జరిగింది. నిర్మల హృదయ భవన్ నిర్వాహకులు సిస్టర్స్ ఆ నలుగురు సేవా సమితి వారికి అంతిమ సంస్కారాలు నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేయగా ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో పాత గుంతకల్ హిందూ స్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ కరాటే రవితేజ, వంశీ, రవీంద్ర, ఆటో వేణు, జనసేన, పురుషోత్తం, పాల్గొన్నారు.

## మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా గుర్జారి సుబ్బరాయుడు



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలం బిజేపి మండల అధ్యక్షులుగా గుర్జారి సుబ్బరాయుడు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండల రిటర్నింగ్ ఆఫీసర్ సాకే శివశంకర్ ఆయనను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ జాతీయ భావాలతో భారతీయ జనతా పార్టీలో చేరి జిల్లా రజక సెల్ కన్వీనర్ పని చేసినట్లు తెలిపారు. మండల కన్వీనర్ గా ఎంపిక కావడానికి కృషి చేసిన బిజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అందరిని కలుపుకుని మండలంలో బిజేపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి,అనంతపురం రజక సెల్ చైర్ పర్సన్ రామాంజి ,ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి గంగాధర్, గౌతం, మాజీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రామ్మోహన్, మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి,మాజి ప్రధాన కార్యదర్శి మధుసూదన్,బొంత రామాంజనేయ రెడ్డి, రామశేఖర్,హరినాథ్ రెడ్డి బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు నష్ట పరిహారం డబ్బులు రైతు ఖాతాలో జమ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో తాండ గ్రామానికి చెందిన వెంకటేశ్ నాయక్ 2020 సంవత్సరంలో 11గొర్రెలు విష ప్రభావంతో చనిపోవడం జరిగిందని, అప్పట్లో పశు నష్టపరిహారం అనే పథకం కింద పశు వైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించి నివేదికలు ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ పథకానికి సంబంధించి ఎటువంటి డబ్బులు చెల్లించలేదు. దానికి సంబంధించిన డబ్బులు నా సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో జనవరి 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ద్వారా జమ అయ్యాయని స్థానిక బెలుగుప్ప పశు వైద్యాధికారికి రమేష్ నాకు చరవాణి ద్వారా తెలియజేశారని తెలిపారు. నా ఖాతాలో 60 వేల 500 రూపాయలు జమ అవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి పాల్గొని అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పశు నష్ట పరిహారం కింద చనిపోయిన గొర్రెలకు ఆవులకు పశువులన్నిటికీ 2020 సంవత్సరంలో నుండి రాష్ట్ర మొత్తంగా ఒక్క రూపాయి కూడా గతవైసిపి ప్రభుత్వం చెల్లించలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి గా, ఆర్థిక మంత్రి కేశవ్ గా అయిన తర్వాత 2020 సంవత్సరంలో చనిపోయిన పశువులకు ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిధులను విడుదల చేయడం జరిగిందని, మండల వ్యాప్తంగా 140 మంది అప్డేట్ అయినారని, వారిలో ఎంత మందికి వచ్చాయో ఇంకా తెలియదని త్వరలోనే ఎవరెవరికి వచ్చాయని తెలుస్తాయని, ఎందువల్ల అంటే నేరుగా లబ్ధిదారులకే నష్టపరిహారం అందుతుంది కాబట్టి త్వరలోనే తెలుస్తుంది అన్నారు. పశు నష్టపరిహారంలో భాగంగా తాండ వెంకటేష్ నాయక్కు 11 గొర్రెలకు రూ.60,500లు జమ అయిందని తెలిపారు. కార్యక్రమం అనంతరము వెంకటేష్ నాయక్ ప్రభుత్వానికి, సీఎంకు, ఆర్థికమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద నాయక్, ప్రసాద్ నాయక్, శివ నాయక్, శీనానాయక్, సురేష్ నాయక్, తిప్పేస్వామి, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడిని ఢీకొన్న కారు

### తీవ్ర గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పిటిసి క్రీడా మైదానం వద్ద నడుచుకుంటూ వెళ్తున్న తెలంగాణలోని యాదగిరి ప్రాంతా నికి చెందిన శివరాముడు అనే వృద్ధుడిని కారు ఢీకొన్న సంఘట నతో వృద్ధుడికి తీవ్ర గాయాల య్యాయి. గురువారం ఉదయం పిటిసి సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని గమనించిన స్థానికులు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి చికిత్స నిమిత్తము తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం

### టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో టీడీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దని అండగా ఉంటామని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. టీడీపీ నాయకులతో కలిసి గురువారం పట్టణం లోని వీకేఆదినారాయణరెడ్డి కాలనీలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త ఖలీల్ మృత దేహంకు నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే అంబేద్కర్ కాలనీలో పక్షవాతంకు గురై మంచాన పడిని టీడీపీ కార్యకర్త రాజును పరామర్శించి భయపడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్ర మంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, హెచ్చెల్సీ పామిడి డిస్ట్రిబ్యూటరీ ప్రెసిడెంట్ వెంకటేష్, నాయకులు రాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో అభివృద్ధి పనులను పరిశీలించిన గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి. మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారి తనయుడు మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణంలో పర్యటించి జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రధాన మురుగునీటి కాలువ మరమ్మత్తు పనులను గుమ్మనూరు ఈశ్వర్ పరిశీలించి త్వరితగతిన ఈ కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. అలాగే పామిడిలో మరెన్నో అభివృద్ధి పనులు కూడా తాము చేపట్టబోతున్నామని కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం పామిడి పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని గుమ్మనూరు ఈశ్వర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు నాయకులు ప్రభాకర్ చౌదరి,సొల్లు శ్రీనివాస్ రెడ్డి, సంజీవ,.గౌస్,శివకుమార్, సుబ్బారెడ్డి, పసుల నాగరాజు,గోమాతి శంకర్, అంజినాయక్,కొట్టాల సూర్యనారాయణ, తదితర కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## దేవినేని ప్రసాద్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సీనియర్ పాత్రికేయులు దేవినేని ప్రసాద్ చనిపోయి 11వ రోజులు అయిన సందర్భంగా అనంతపురం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవినేని ప్రసాద్ చిన్ననాటి మిత్రులు (పొట్టి శ్రీరా ములు హైస్కూల్ 10వ తరగతి బ్యాచ్) బంధువులు కలసి అన్నదాన దాన కార్యక్రమం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు భగవంతుని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భానుమూర్తి ,పుట్లూరు శ్రీరాములు, రఘురామ్, బాబా, మహమ్మద్ భాష, ఎ.సి.ఎస్ ప్రసాద్, జి.వి ప్రసాద్, చలపతి, శేషశయనం, ఆదినారాయణ, గోవిందు, రేపటి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు డిప్యూటి రేంజ్ ఆఫీసర్ల పదోన్నతుల ప్రక్రియ నిలిపివేయాలి ఎంఈఎఫ్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు అటవీశాఖ అనంతపురము సర్కిల్లో సెక్షన్ ఆఫీసర్ నుండి డిప్యూటి రేంజ్ ఆఫీసర్ల పదోన్నతుల పక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ కార్యాలయంలో చీఫ్ కన్సర్వేటర్ ఆర్.యశోదా బాయికి గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ త్వరలోనే నివేదిక సమర్పించనుందని, ఆ తర్వాత రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలమవుతుందని తెలిపారు. అటవీశాఖ డిప్యూటి రేంజ్ ఆఫీసర్లుగా ఇంత వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులు లేరని, అన్ని పదోన్నతుల్లోనూ మాల సామాజిక వర్గానికి చెందిన వారికే అవకాశాలు దక్కించుకుంటున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలైతే మాదిగ సామాజిక వర్గానికి చెందిన అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్లకు కూడా డిప్యూటి రేంజ్ ఆఫీసర్లుగా పదోన్నతి లభించే అవకాశం ఉందని, అంత వరకు పదోన్నతులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ప్రధాన కార్యదర్శి వై.అశోక్ కుమార్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, ఎంఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి నాగభూషణ, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బానాశి శీనా, సోమలదొడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలి

## రైతు ఉద్యమ నాయకుడు జగదీప్ సింగ్ ప్రాణాలను కాపాడండి : సీపీఐ నాయకుల డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అధికార కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలపై మొండి వైఖరి విడనాడి, రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించి , రైతు ఉద్యమ నాయకుడు జగత్ సింగ్ ప్రాణాలను కాపాడాలని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కావలి కొట్రేష్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దాదాపు సంవత్సరాల తరబడి పంజాబ్, హర్యానా రైతులు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని, అదేవిధంగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. గతంలో వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేస్తామని రైతులకు క్షమాపణలు చెప్పిన ప్రధాన మంత్రి , అప్పటి ఉద్యమాలను నిలువరించారని , ఆ తరువాత ఇచ్చిన మాటను తప్పి రైతులను వంచించారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉద్యమరైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు, అన్ని రకాల విత్తనాలకు 90 శాతం సబ్సిడీ మంజూరు చేయాలన్నారు. నాణ్యమైన ఎరువులు అందించడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రైతు సమస్యలపై ఢిల్లీ నడిబొడ్డున గత 50 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జగదీప్సింగ్ దల్లేవాల్ దీక్షను విరమింప చేసి, ఆయన ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు జునైద్, పవన్ కుమార్ తదితరులు

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం చేసి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టడం చేయాలన్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో కూడా బ్లాక్ స్పాట్లలో పరిశీలన చేయాలన్నారు. ఈనెల 24వ తేదీన డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించడం, 25వ తేదీన పలు ఆక్టివిటీలు చేపట్టడం, 26, 27వ తేదీలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్ లు నిర్వహించడం, 30, 31వ తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు యాక్టివిటీలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పీ డివి.రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, ఆర్టీవోలు సురేష్ నాయుడు, రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీత, రాజగోపాల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కేవీఎన్ ప్రసాద్, శ్రీనివాసులు, రఘునాథ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు : ఎస్పై విజయ్ కుమార్

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామంలో గ్రామస్తులతో ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపా రు.రాత్రి సమయంలో ప్రజలు ఎవరు అనవసరంగా తిరగరాదని తెలియజే శారు.చట్ట పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎవరిని ఉపేక్షించి చేది లేదని తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ,ఆర్సీ తప్పనిసరిగా వుంచుకోవాలని తెలియజేశారు.హెల్మెంట్ తప్పనిసరిగా వాడాల ని తెలియజేశారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు

## -బహుమతులు ప్రదానం చేసిన అతిథులు



**-కార్యక్రమం విజయవంతం కావడంతో సంతోషం వ్యక్తం చేసిన తలారి శంకర్**

**తాడిపత్రి మేజర్ న్యూస్** :తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో జేసీ ఫ్యామిలీ అభిమాని చెన్నకేశవ స్వామి దేవాలయం నందు తలారి శంకర ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి పండుగ రోజు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు నాగరాజు, వాసుదేవ రెడ్డి,శివశంకర్, రామకృష్ణ మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు.ఈ సందర్భంగా తలారి శంకర్ మాట్లాడుతూ జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ ప్రజల సంతోషం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గెలుపొందిన మహిళలకు అతిథులతో బహుమతులు అందించారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, మిత్రులకు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# దళిత చిన్నారి దాడిపై నిరసన



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మంజు థియేటర్ సమీపాన దళిత చిన్నారి అజయ్పై దాడిని ఖం డిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్లో గురువారం పలువురు దళితులు నిరసన చేప ట్టారు. స్థానికుల సమాచారం మేరకు… పెద్దవడుగూరు మండలం ఈరన్నపల్లికి చెందిన దళిత దంపతులు సుధాకర్, నాగరత్నమ్మ బుధవారం రాత్రి సినిమాకు వచ్చారన్నారు. థియేటర్ సమీపాన షాపులు మూసివేసి ఉండడంతో దళిత చిన్నారి అజయ్ మూత్రం పోశాడని షాపు నిర్వాహకులు ఆ చిన్నారిని తల్లిదండ్రుల ఎదుటనే చితకబాదారన్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. నిందితులను వెం టనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్‌కు ఆటంకం ఏర్పడడంతో సీఐ యుగంధర్ చేరుకొని నిందితులపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేశామని, రోడ్డుపై బైఠాయించి ప్రజలకు ఇబ్బందులు కలుగజేయడం సమంజసం కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవిందు, దళిత సంఘాల నాయకులు బాలరాజు, సుధీర్, బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తదిత రులు పాల్గొన్నారు.

# ఆశావాది రాజేశ్వరరావుకు అరుదైన ఎక్సలెన్స్ అవార్డు

## ఆయన సేవలకు కేంద్రమంత్రి నుండి ప్రశంసలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్ ) కార్పొరేట్ హెచ్ ఎస్ ఈ విభాగంలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆశావాది రాజేశ్వర రావు కి ప్రపంచ విపత్తు నిర్వహణ మండలి (వరల్డ్ కౌన్సిల్ ఫర్ డిసస్టర్ మేనేజ్మెంట్ ) అందించే డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఎక్సలెన్స్ అవార్డ్ 2024 లో యంగ్ అచీవర్స్ అవార్డ్ అందజేయడం జరిగింది. ఈ అవార్డు 2025 జనవరి 15న న్యూ ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా అందజేయబడింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ ఎం. ఎం. కుమార్ (రిటైర్డ్), సంజయ్ కుమార్, ప్రొఫెసర్ ఎస్. ఆనంద బాబు పాల్గొన్నారు. డిజాస్టర్ ప్రిపేర్‌నెస్ విభాగంలో ఆశావాది రాజేశ్వర రావు అనేక విశేషమైన కృషి చేసి, ఈ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ఆయిల్ %d% గ్యాస్ పరిశ్రమలో రిస్క్ మేనేజ్మెంట్ కోసం నూతన హజార్డ్ అండ్ వల్నరబిలిటీ మ్యాట్రిక్స్ రూపకల్పన. ప్రధానమంత్రి 10 పాయింట్ల డి ఆర్ ఆర్ అజెండా ఆధారంగా బీపీసీఎల్ ప్రణాళికల సమగ్ర రూపకల్పన. కోవిడ్-19 రక్షణకు సంబంధించి సోప్స్, మార్గదర్శకాలు, పాండెమిక్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్ (పిరప్ ) రూపొందించడం జరిగింది.


# ఆ సబ్ రిజిస్ట్రార్ లక్కీ భాస్కర్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఖాతాకు, తన స్థిరాస్తుల పెంపుకు ఊతం ఇవ్వడంతో ఆ సొమ్మంతా ఏం చేయాలో అర్థం కాక ప్రస్తుతం ఉద్యోగానికి కూడా మంగళం పాడేశాడని తెలిసింది. అంతేకాదండోయ్ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఆయన ఎవరు ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి, ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు అన్నది "మేజర్ న్యూస్" మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది. అయితే ఆ చిరు ఉద్యోగి చేసిన భారీ డీల్ మేజర్ న్యూస్ కు అందిన సమాచారం మేరకు సీమ"లోని అత్యంత పేరు మోసిన ఆ జిల్లాలోని ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సర్వేనెంబర్ 373, 4.70 ఎకరాలు అని తెలిసింది. ఇది మచ్చుకు ఒకటి అని తెలిసింది. ఇలాంటి డీల్స్ ఎన్నో నల్లధనం ఉన్న బడా నేతలే టార్గెట్ గా మోసం చేయడమే పనిగా లెక్కలేనంత ఆస్తులు కూడా పెట్టాడని సమాచారం. ఇలాంటి ఉద్యోగులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిఘా విభాగం ఉన్నత అధికారులు నిశిత పరిశీలన చేస్తే ప్రభుత్వానికి మేలు చేసిన వారే కాకుండా నల్లధనం పై ఉక్కు పాదం మోపిన వారు కూడా అవుతారని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ కార్యకర్త మృతదేహానికి నివాళి

## టీడీపీ మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో టీడీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దని అండగా ఉంటామని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. టీడీపీ నాయకులతో కలిసి గురువారం పట్టణం లోని వీకేఆదినారాయణరెడ్డి కాలనీలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త ఖలీల్ మృత దేహంకు నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే అంబేద్కర్ కాలనీలో పక్షవాతంకు గురై మంచాన పడిని టీడీపీ కార్యకర్త రాజును పరామర్శించి భయపడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్ర మంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, హెచ్చెల్సీ పామిడి డిస్ట్రిబ్యూటరీ ప్రెసిడెంట్ వెంకటేష్, నాయకులు రాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడును కలిసిన టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అనుబంధ టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు తిరుమల యందు టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ను కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోలర్ నాగరాజు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం కోసం తిరుమలకు రావడంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బిఆర్ నాయుడును కలిసి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు.

## కెజిబివిలో ఇంటర్ కళాశాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే శ్రావణికి సిపిఐ వినతి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీల కోసం ఇంటర్ కళాశాలను వెంటనే ఎర్పాటు చేయాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నార్పల మండలంలో పర్యటించిన శింగనమల ఎమ్మె ల్యే బండారు శ్రావణి శ్రీ కి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో వెంటనే ఇంటర్ కళాశాలను ప్రారంభించాలని కోరారు.నూతన భవనం పూర్తయి 4సంవత్సరంలు గడుస్తున్న ప్రారంభించక పోవడం బాధకరమని తెలియజేశారు. నార్పల మండల వ్యాప్తంగా వున్న నిరుపేద బాలికలు ఉన్నత చదువులు చదువుకోవడానికి కెజిబివి కళాశాలను నిర్మించడం జరిగిందని వెంటనే ఇంటర్ కళాశాలను ప్రారంభించాలని కోరారు.అలాగే మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలరం నుండి నార్పల క్రాస్ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు.కూతలేరు బ్రిడ్జి వద్ద సైడ్ కాలువలకు గుంతలు తీసి నెలల గడుస్తున్నదని ఇంతవరకు నిర్మాణ చేపట్టలేదని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు సూరి తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ ఖాతాలో..
# మరో వరల్డ్ రికార్డ్





▸▸ **మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా అధికారులు ప్రశంసించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం అనిల్ కుమార్ పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేయగా, యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కాగా, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను అందించారు. అనిల్ ను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పక్షులను రక్షించడానికి మానవ నిర్మిత గూళ్ళ చేయడం గొప్పదని పేర్కొన్నారు. సమాజానికి పర్యావరణానికి దోహదపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేశామని,ఈ విషయమై యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ కు గత ఏడాది సెప్టెంబర్ లో దరఖాస్తు చేయగా, ఆ సంస్థ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలన చేసి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ క్రాస్ చెక్ చేసుకుని రికార్డ్స్ నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ను సంస్థ తాజాగా అందించడం జరిగిందని, ఈరోజు జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ విషయం తెలియజేయడం జరగగా జిల్లా కలెక్టర్ అభినందించడం ఆనందంగా ఉందన్నారు. ఎక్కడా లేని విధంగా సహజ కొబ్బరి కాయతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేయడం జరగగా, అందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని తెలిపారు. అలాగే ప్రతి ఇంటా ఓ చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అనంతపురం అనిల్ తో కలిసి ఆవిష్కరించారు.

# రసవత్తంగా ముగిసిన జేసీ క్రికెట్ టోర్నమెంట్






**ఫైనల్ విజేతలు గా నిలిచిన వెంకటన్న లయన్స్**

**మహిళలకు ప్రత్యేకంగా ఉమెన్స్ ఎగ్జిబిషన్ మ్యాచ్**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో జేసీ క్రికెట్ టోర్నమెంట్ గత పది రోజులుగా 50 జెట్లు మధ్య హోరా హోరీగా సాగింది. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ఫైనల్ లో ముందుగా జేసీ క్రికెట్ టోర్నమెంటులో మహిళల కోసం ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి టోర్నమెంట్ ప్రారంభంలో వెల్లడించారు. ఇందులో భాగంగా మహిళల కోసం క్రీడా నైపుణ్యత పెంపొందించడానికి బుధవారం ఉమెన్స్ ఎగ్జిబిషన్ మ్యాచ్ గా నిర్వహించడానికి అవకాశం కల్పించారు .ఈ మ్యాచ్లో ఉమెన్స్ జట్లు అహిక జట్టు మరియు దీర్ దివాకర్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన టీం అహిక జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 15 ఓవర్లలో 91 పరుగులు సాధించింది. అలాగే 92 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీం దీర్ దివాకర్ జట్టు 11.2 ఓవర్లలో విజయం సాధించింది. జట్టులోని పూర్ణచంద్రిక 35 పరుగులతో అజయంగా నిలిచింది.

ఫైనల్ లో తలపడ్డ జట్లు మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్లో వెంకటన్న లయన్స్ మరియు తాడిపత్రి వారియర్స్ పెద్ద పడమల జట్లు పోటా, పోటీగా తలపడ్డాయి. మొదట టాస్ గెలిచిన పెద్ద పడమల జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 12 ఓవర్లలో 98 పరుగులు సాధించింది. అనంతరం 99 పరుగుల విజయ లక్ష్యంతో వెంకటన్న లయన్స్ 11.5 ఓవర్లలోనే విజయాన్ని సాధించి జేసీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. పెద్ద పడమల జట్టు రెండో విజేతగా నిలిచింది. మూడవ స్థానం జూటూరు జట్టు దక్కించుకుంది. అలాగే జెసి క్రికెట్ టోర్నమెంట్లో బెస్ట్ బ్యాట్స్మెన్ ఆఫ్ ద టోర్నమెంట్ గా ఎంఆర్ఎఫ్ రాజశేఖర్ (జూటూరు), బెస్ట్ బౌలర్ ఆఫ్ ద టోర్నమెంట్ గా ధన (పెద్ద పడమల), ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఎల్లయ్య పెద్ద (పడమల జట్టు) నిలిచారు.అనంతరం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి విజేతలకు ట్రోఫీ అందజేశారు.అలాగే బహుమతులు అందజేయు కార్యక్రమంలో టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు కనుమ పండుగ సందర్భంగా ప్రజలు నియోజకవర్గ వ్యాప్తంగా భారి తరలివచ్చారు.













### తాడిపత్రి సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న
# తమిళనాడు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**ఆలయ నిర్మాణం పై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్న వారు**

**అత్యంత ప్రశాంత వాతావరణం ఉందంటూ కితాబు**

**అనంతపురం మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ ఐదవ రోడ్డులో ఉన్న శ్రీ శివ సాయి మందిరాన్ని తమిళనాడులోని చెన్నై రాజధాని లోని ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు గురువారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆలయ విశిష్టత గురించి తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో అత్యాధునికమైన వసతులతో కూడిన ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దడం జరిగిందని వారికి ఆయన వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆలయాన్ని తీర్చిదిద్ది ఆలయంలో మరిన్ని వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీటికి సంబంధించి జరిగిన నిర్మాణ పనులలో వాడిన అంశాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వారికి వివరించారు.

# తాగునీరు మురికిగా వస్తున్నాయంటున్న జనం..

### తాగాలంటే భయం

### -పేరుకే లీడర్లు అభివృద్ధికి నోచుకోని గ్రామం

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలంలోని ధనాపురం గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు బోరు బావులు ఒక ఓవర్ ట్యాంక్ ఏర్పడడంతో ఎస్సీ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఎస్సీ కాలనీ ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే అన్ని కాలనీలోనే బోరు బావుల నుంచి వెళ్లే నీరు మాత్రం అగ్రవర్ణ కులాల వారికే.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకే ఒక బోరుబావి నుంచి పాఠశాలకు ఎస్సీ కాలనీకి త్రాగునీరు అందుతుంది కాలనీ మీదుగా పైప్ లైన్ వన్నంపల్లి సచివాలయానికి సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాఠశాలకు సంబంధించిన పనుల నిమిత్తం ఆసమయంలో జెసిబి పైప్ లైన్ మీదుగా పోవడంతో పైప్ లైన్ పగిలిపోవడంతో గ్రామ మొదటి పౌరుడు



అయినా సర్పంచ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ నూ మరమ్మత్తులు చేయాలని మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడే లేదని గ్రామస్తులు వాపోతున్నారు ప్రజలకు సురక్షిత నీరు కరవైంది. కలుషిత నీటితో ప్రజలు ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. కొన్ని నెలలుగా రంగు మారిన నీరు సరఫరా అవుతోందని ప్రజలు మొత్తుకుంటున్నా నాయకులు గ్రామ మొదటి పౌరుడు పట్టించుకోలేదు.

వీధిలో పైపుల్లో వస్తున్న నీరు రంగు మారి దుర్వాసన వస్తున్న నివారణ చర్యలు చేపట్టలేదు వ్యాధులు ప్రబలే అవకాశం ఉండగా నీరు తాగితే వ్యాధుల బారినపడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు . ప్రభుత్వాలు మారుతున్న గ్రామంలో ఉన్న లీడర్లు క్యాడర్ల కోసం పాటుపడుతున్నారు గ్రామీణ ప్రాంతం అభివృద్ధి కొరకు ఎవ్వరూ కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## కిశోరి వికాస శిక్షణా కార్యక్రమం

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు గురువారం కిషోరి వికాస్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని రాధిక మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం అభివృద్ధి విద్య హక్కులు వాటిపై అవగాహన పెంచాలని సూచించారు.18 సంవత్సరాల నిండక ముందే బాలికలకు పెళ్లి చేయకూడదని వివాహాలు చేస్తే స్థానిక పోలీసులకు, ఐసిడిఎస్ అధికా రులకు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికల బంగారు భవిష్యత్తు పునాది వేస్తూ ఆరోగ్యక రమైన దిశగా సమిష్టి కృషితో చేయూతన ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, సచివాల య సిబ్బంది, జిఎంఎస్కేలు అంగన్వాడి టీచర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.




## బాలికలకు బంగారు భవిష్యత్తు కిశోరి వికాసం

### సిడిపిఓ గంగ రత్నమ్మ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంగ న్వాడి, సచివాలయ, ఆరోగ్య సిబ్బందికి గురువారం కిషోరీ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గంగ రత్నమ్మ కిషోరి వికాస కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు. ప్రతి బాలిక భవి ష్యత్తును మెరుగుపర చడానికి కిషోరి వికా సం మంచి అవకాశం అని తెలియజేశారు. వికాసం కమిటీల ద్వారా పూర్తి అవగా హన తీసుకొని వచ్చి మంచి ఫలితాలు సాధిద్దామని వారు తెలిపారు. కిషోరీ వికాస కార్యక్రమ ములో బాలికలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని బాలికలు విద్య ఆరోగ్య భద్రత ఆర్థిక స్వలాభన మెరుగు పడుతుందని వివరించారు. రక్తహీ నతను నివారించడం బాల్యవివాహాలను అడ్డుకోవడం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడమే ఈ కార్య క్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. అనంతరం సిడిపిఓ పాల్గొన్న అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని శివలత, ఎంపీడీవో పూల రెడ్డప్ప, ఎంఈఓ- 2 కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు జయమ్మ, లక్ష్మీదేవి, సమత ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ నాయుడు, మౌనిక ఎంపీహెచ్వో ఓబులేసు, ముసల్ రెడ్డి, ఏపిఎం జయంతి, సచివా లయ సిబ్బంది, ఆరోగ్య అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి మూలమఠం పరిశీలించిన..

### గవి మఠం సహాయ కమిషనర్

### తక్షణ మరమ్మతు పనులకు చర్యలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం పరిధిలోని పీఠాధిపతుల విడది మఠం ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని, తక్షణమే ఇక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు గవి మఠం సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ రాణి తెలిపారు. గురువారం సహాయ కమిషనర్ రాణి మండల పరిధిలోని బూదగవి విడది మఠాన్ని గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విడిది మఠం లోని కూలిన ప్రహరీ గోడతో పాటు ప్రాంగణంలోని పలు నిర్మాణాలను పరిశీలించారు. మఠం అర్చకునితో మాట్లాడిన సహాయ కమిషనర్ రాణి ఆయన నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ వచ్చే నెల మార్చిలో గవి మఠం బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు చెప్పారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అడ్డపల్లకి మహోత్సవం సందర్భంగా పీఠాధిపతులు ముందు రోజు ఇక్కడ విడిదీ చేయడం ఆనవాయితీగా వస్తున్నట్లు గుర్తు చేశారు. విడిది మఠం శిథిలావస్థలో ఉన్నందున ఇక్కడ తక్షణమే అవసరమైన మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది నారాయణస్వామి, కరిబసీ, మూలమఠం అర్చకులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు ప్రారంభించిన మంత్రి సవిత



**రొద్ధం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నా రు. గురువారం రొద్దం మం డల కేంద్రంలో రైతు కురువ చెన్నకేశవులు నిర్మించిన గోకు లం షెడ్డును మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని ఇది ఒక మంచి ప్రభుత్వమని ఆమె తెలిపారు. గోకులం షెడ్లు పాడి పశువులు, మేకలు, గొర్రెలు, సంరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రైతుకు పాడి పరిశ్రమ అవసరమని గోకులం షెడ్లు నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు. రూ.514కోట్లు నిధులు ముఖ్యమంత్రి మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా 23 వేల 588 గోకులం షెడ్లు ఆరు నెలల లోపే నిర్మించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే పింఛన్లు, ఉచిత గ్యాస్, ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ, మరియు, రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు వచ్చాయన్నారు. రొద్దం మండలంలో 5 కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మరువపల్లి లోని ఎం జె పి పాఠశాల ఆగిపోయింది అన్నారు. దీనికోసం కూటమి ప్రభుత్వం 22 కోట్లు నిధులు కేటాయించిందన్నారు. నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉచిత బస్సు, త్వరలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన గదులకు రూ.50లక్షలతో భూమి పూజ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సిబ్బంది ప్రమాద రహిత ప్రయాణాన్ని ప్రజలకు అందించాలి

### - ఆర్టీసీ అధికారి మధుసూదన్

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ సిబ్బంది ప్రజలకు ప్రమాద రహిత ప్రయాణాన్ని కల్పించాలని జిల్లా ఆర్టీసీ రవాణా శాఖ అధికారి మధుసూదన్ పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సురక్షితమైన లక్షణాత్మక డ్రైవింగ్ విధానాలు పాటించి ప్రయాణికులను క్షేమంగా గమ్యాన్ని చేర్చాలన్నారు. రక్షణాత్మకమైన డ్రైవింగ్ విధానాలు అవలంబించాలన్నారు. ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ నష్టం, గాయాల పాలు కావడం తదితర అంశాలను వివరిస్తూ పుట్టపర్తి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రయాణికులే మనకు ఆదాయ వనరులని డ్రైవర్ కు కూడా ఒక కుటుంబం ఉందని వారి క్షేమమును కోరుకోవాలన్నారు. డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకుంటూ ఏకాగ్రతతో బస్సు నడపాలన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ బస్సు నడపరాదని, మత్తు బారిన పడకూడదని ఆర్టీసీ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని, ఆరోగ్యాన్ని సిబ్బంది పరిరక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇనయతుల్లా, ట్రాఫిక్ ఇంచార్జ్ హరిత, గ్యారేజ్ ఇంచార్జ్ విజయానంద్, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలు పాటించాలి

**కదిరి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలు పాటిం



చాలని ప్రమాదాల బారిన పడరాదని కదిరి ఆర్డిఓ వీవీఎస్ శర్మ అన్నారు. రహదారి భద్రత మాచోత్సవాలలో భాగంగా గురువారం కదిరి ఎంబీఐ వరప్రసాద్ అధ్యక్షతన మహాస ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, కదిరి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, కదిరి ఆర్డీవో వివీ ఎస్ శర్మ హాజరయ్యారు. వాడు మాట్లాడుతూ మనిషి విలువ తెలియదని, మనం ఒక చిన్న మొబైల్ ఫోన్ కే సేఫ్టీ కోసం జాగ్రత్త తీసుకుంటాం కానీ మోటార్ సైకిల్ నటిపేటప్పుడు చాలామంది వాహనదారులు హెల్మెట్ ధరించడం లేదన్నారు. తెలిసి తప్పు చేయకుండా వాహన డ్రైవర్లు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. మోటార్ వెహికల్ అధికారులు ఇస్తున్న సూచనలు సలహాలు ప్రత్యేక వాహనదారుడు పాటించాలని వారు కోరారు. ఈ సందర్భంగా నే రహదారి భద్రత వారోత్సవాలపై ప్రచార రతాన్ని జండా ఊపి పారు ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎస్ఎం వరప్రసాద్, ఎంబీఐ నాగేంద్ర, అధికారులు, సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పీఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోండి

### హరికృష్ణ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రతిష్టాత్మకమైన కంపెనీల లో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. 6 నుంచి 12 నెలలు శిక్షణ ఉంటుందని తగిన గౌరవ వేతనం ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం పలు కంపెనీల్లో ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఈనెల 21 లోపుల నైపుణ్య అభివృద్ధి సంస్థను పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వయసు 18 నుంచి 24 సంవత్సరాలు ఉండాలని పదవ తరగతి ఇంటర్ ఉత్తీర్ణత ఐటిఐ, పాలిటెక్నిక్, బిఎబిఎస్సి, బిఫార్మసీ, బీసీఏ బీటెక్, తదితరులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. కుటుంబ ఆదాయం ఏడాదికి 8 లక్షలు ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లో శిక్షణ పొందిన వారు, కుటుంబంలో ప్రభుత్వం ఉద్యోగిగా ఉంటే వారు అనర్హులన్నారు. దరఖాస్తులు ఆన్ లైన్ లో చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9398643930 అనే నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చున్నారు.

# పెనుకొండ మున్సిపాలిటి రూపురేఖలు మారుస్తాం

**-రూ.కోటి53లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గాన్ని మున్సిపాలిటీ కేంద్రాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళడమే తమ నాయకుడు అభిమతం అని అందులో భాగంగానే పెనుకొండ కు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని పెనుకొండ మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్డుకు వెళ్లే రహదారికోసం గురువారం రూ.53లక్షల నిధులతో భూమి పూజ చేశారు. అదేవిధంగా పెనుకొండలోని మడకశిర రోడ్డు నుండి కోనాపురం వెళ్లే రహదారికి రూ.50లక్షల నిధులతో డ్రైనేజ్ కొరకు మరో రూ.50లక్షల నిధులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని త్వరలో నియోజకవర్గముకు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మేము ఆరు నెలల లోనే చేసి చూపిస్తున్నాం. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని అదేవిధంగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ ఇదే రోడ్డు లోనే వాకింగ్ చేసే వారిని కనీసం ఈ రోడ్ కూడా వేయలేక పోయారని మంత్రి విమర్శించారు. గతంలో కొనాపురం గ్రామానికి రోడ్ వేయమని ఎన్నోసార్లు ధర్నాలు చేశాం. ఈ గుంతల రోడ్ లో వరినాట్లు కూడా వేసి నిరసన తెలిపామని కానీ గత పాలకులు, అధికారులు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్డు వేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చామని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు భూమిపూజ చేస్తున్నామని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్లలో వైసీపీకి బిగ్ షాక్

**42వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక**

**గోరంట్ల మండలం రెడ్డిచెరువుపల్లి వైసిపి సర్పంచ్ వినోద్ తెలుగుదేశం గూటికి చేరిక**

**బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పెద్ద ఎత్తున వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు**

**ఎన్డీఏ కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో వైఎస్ఆర్ సీపీకి బిగ్ షాక్ తగిలింది.పార్టీలోని సర్పంచ్ తో పాటు మరికొంత మంది నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్ కుమార్ తో పాటు మరో 29 కుటుంబాలు వైసీపీ పార్టీవీడీ తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అదేవిధంగా మందలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామం నుండి టిడిపి నాయకులు ఆధ్వర్యంలో మంత్రి సవితమ్మ సమక్షంలో 13 మంది నాయకులతో పాటు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. వారందరికీ మంత్రి సవితమ్మ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవితమ్మ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. పార్టీలోకి వచ్చిన నేతలు, కార్యకర్తలను మంత్రి సాదరంగా ఆహ్వానించి కండువా కప్పారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన అనంతరం ఏర్పడిన ఎన్డీఏ 7నెలల పాలనను ప్రజలు భేరేజీ వేసుకుంటున్నారని. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తుందని మంత్రి సవితమ్మ వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో గోరంట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల హెల్త్ సర్టిఫికెట్ల పునఃపరిశీలన

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఈ నెల 21 నుండి 22వ తేదీ వరకు రెండు రోజులు పాటు పింఛనుదారుల ఆరోగ్య పరిస్థితులు, హెల్త్ సర్టిఫికెట్లను పునః పరిశీలన చేయడానికి వైద్యుల బృందం పింఛనుదారుల కుటుంబాలను సందర్శించడం జరుగుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యుల బృందం తాము తెలిపిన షెడ్యూల్ తేదీలలో వారి పర్యటన ఉంటుందని తెలిపారు. ఇదివరకే పింఛన్దారులకు నోటీసు పంపడం జరిగిందని, నోటీసు అందుకున్న పింఛన్దారులు ఇంటి వద్దనే ఉండి, వైద్యుల బృందానికి సహకరించాలని తెలిపారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పెన్షన్ లబ్ధిదారులకు ముందుగా తెలియజేయాలని తెలపడం జరిగిందన్నారు. మండల పరిధిలోని ఏలుకుంట్ల, నేలకోట, దర్శనమల, రావులచెరువు, ధర్మపురి, మల్లా కాలువ, సిసి కొత్తకోట లో గల 20 మంది పింఛన్దారులు ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం రేగాటిపల్లి, కునుతూరు, పోతుకుంట, చిగిచెర్ల, గోట్లూరు-1, అండ్ 2, తుమ్మల గ్రామాలకు ఈనెల 22వ తేదీన 26 మంది పింఛన్దారులకు పరిశీలన ఉంటుందని తెలిపారు. ఆర్థోపెడిషియన్ వైద్యులు- డాక్టర్ శివకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ సర్జన్- డాక్టర్ ఎం. సుమలత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంటి వద్దకు వస్తారని తెలిపారు. కావున పింఛన్దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బిఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని నాగులబావి కాలనీకి చెందిన వెంకట రమణరెడ్డి (40) అనే బిఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ (ఆర్మీ ఉద్యోగి) ఈ నెల 15వ తేదీ బుధవారం కాశ్మీర్లో గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. విధి నిర్వహణలో ఉండగానే ఇటువంటి సంఘటన చేసుకోవడం పట్ల తోటి ఆర్మీ ఉద్యోగులు ఎంతో బాధకు గురయ్యారు. కాశ్మీర్లో అతి తక్కువ ఉష్ణోగ్రత వల్ల గుండెపోటుకు గురికావడం, వెంటనే మృతి చెందడం జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సమాచారాన్ని ధర్మవరంలోని కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. మృతుడు వెంకట రమణారెడ్డికు భార్య హరిప్రియ, కుమారుడు మహిధర్ రెడ్డి, కుమార్తె రిత్విక ఉన్నారు. మృతదేహం కాశ్మీర్ నుండి ఢిల్లీకి, ఢిల్లీ నుండి బెంగళూరుకు ఆర్మీ వాహనం ద్వారా ధర్మవరం కు గురువారం రాత్రి చేరుకుంటుందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుడు వెంకటరమణారెడ్డి స్వగ్రామం చెన్నై కొత్తపల్లి మండలం బసనేపల్లి గ్రామంలో అంత్యక్రియలను నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకట రమణారెడ్డి ఆకస్మిక మృతికి స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మాజీ ఆర్మీ ఉద్యోగులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మసీదు వీధి, 12వ వార్డు ముస్లింల వీధిలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని ముస్లిం మహిళలు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేశారు. వర్షం వస్తే మురికి నీరు ఇళ్లల్లోకి చేరి రోగాల బారిన పడుతూ చాలా ఏళ్లుగా ఇబ్బందికరంగా జీవిస్తున్నామని సిసి రోడ్డు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ముస్లిం మహిళలు మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి వీధులను పరిశీలించారు. ఇన్చార్జ్ ఎంపీడీవో రామకుమార్ కు పిలిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబానికి రూ.10,660 వితరణ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చౌడేశ్వరి (నక్కలగుట్ట) కాలనీకు చెందిన వడ్డేవెంకటమ్మ మృతి చెంద డంతో, ఆ కుటుంబం కష్టాల్లో ఉండడం చూసి చౌడేశ్వరి కాలనీ వాసులు మొత్తం రూ. 10660లు సాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా వెంకటమ్మ కుటుంబ సభ్యులు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేసింది.

## మాజీ సైనికున్ని సన్మానించిన యువర్స్ ఫౌండేషన్ సంస్థ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్మీ డే ను పురస్కరించుకొని పట్టణంలోని యువర్స్ ఫౌండేషన్ సంస్థ మాజీ సైనికులైన రేణిగుంట శ్రీధర్, వంకదారు మోహన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కొత్తపేట-రాంనగర్ లోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్, కార్యదర్శి జయరాం తో పాటు సభ్యులు అందరూ కలిసి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇరువురు ఆర్మీ ఉద్యోగులు దాదాపు 20 సంవత్సరాలు భారతదేశ సరిహద్దుల యందు విధులు నిర్వర్తించి, పదవీ విరమణ చేసిన తర్వాత వీరిని సన్మానించడం మాకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. సన్మాన గ్రహీతలు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు మాట్లాడుతూ భారతదేశానికి తమ వంతుగా తాము కృషి చేయడం జరిగిందని, జీవితములో కూడా భారతదేశానికి అండగా ఉంటూ, అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. మమ్ములను గుర్తించి యువర్ ఫౌండేషన్ వారు సన్మానించడం జీవితంలో మరుపు రాని రోజు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ లో వోల్టేజీ సమస్యను పరిష్కరించండి

### హెచ్ డి హాళ్ళి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హెచ్ డి హల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు గురువారం లో వోల్టేజి సమస్యను పరిష్కరించాలంటూ రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. నెల రోజులుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా రావడంలేదని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతులు తెలిపారు. ప్రస్తుతము మల్బరీ, దోసకాయ,క్రాస్ పత్తి,వక్క ఆకుకూరలు, కాయగూరలు, తదితర పంటలు ఎండిపోతున్నాయని అదేవిధంగా, కొందరు రైతులకు 280 నుంచి పైన వోల్టులు రావాల్సిన విద్యుత్తు 200 కి పడిపోవడంతో మోటర్లు కాలిపోతున్నాయని వేలకు వేలు పోసి మోటార్ల మరమత్తు చేయించాలో లేక పంటలకు పెట్టుబడులు పెట్టాలో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో పాడైన మోటార్లను బయటకు తీయడం వాటి స్థానంలో కొత్తవి లేదా మరమ్మతులు చేసిన వాటిని ఉంచడం తలకు మించిన భారంగా మారుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.హెచ్. డి హల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సుమారు 300కు పైగా వ్యవసాయ బోర్ సర్వీస్ కలెక్షన్లు ఉన్నాయి. మధు డి ఫీడర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్ ను సరఫరా చేస్తున్నప్పుడు, హెచ్ డి హల్లి ఫీడర్లో త్రీఫేస్ విద్యుత్తు ఇచ్చినప్పుడు ఇక్కడ లో ఓల్టేజీ సమస్య



వస్తున్నదని తెలిపారు. త్రీఫేస్ విద్యుత్ కు మధుడి ఫీడర్లో ఇస్తున్నప్పుడు, హెచ్ డి హల్లి పీడర్లో అదే టైమింగ్ లో ఇవ్వడం వల్లే ఈ సమస్య ఏర్పడుతుందని టైమింగ్ మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ సమయంలో హెచ్. డి హాళ్ళి పీడర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో 10.0 ఓల్టేజి ఉంటుందని మధుడి ఫీడర్ కు హెచ్. డి హల్లి ఫీడర్ కు త్రీఫేస్ టైమింగ్ మార్చితే 12.0 ఓల్టేజీ వస్తుందని అప్పుడు అన్ని మోటార్లు పారుతాయని విద్యుత్ అధికారులు తెలిపారు. అదేవిధంగా 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేస్తే అగళి, రొల్ల మండలాలకు శాశ్వతంగా లో వోల్టేజీ సమస్య తీరిపోతుందని రైతులు అంటున్నారు. ప్రస్తుతం మడకశిర నియోజకవర్గంలో జంబుల బండలో మాత్రమే 132కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఉందని,జంబులంబండ నుంచి 33 కెవి లైన్ ఇన్ కమింగ్ సప్లయ్ తక్కువ వస్తుందని రైతులు తెలిపారు. కావున ఉన్నతాధికారులైన స్పందించి హెచ్. డి విద్యుత్ సబ్ స్టేషన్లో లో వోల్టేజి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



## జనసేన నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత..

**రొళ్ల మేజర్ న్యూస్:** మం డల పరిధిలో గల గుడ్డు గురికి పంచాయతీ జి,ఎన్, పాళ్యం గ్రామంలో ఎస్సీ కాలనీ ముఖద్వారం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ట నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయించాలని రొళ్ల మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన జనసేన పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి,రంగస్వామి,రాఘవేంద్ర, బసవరాజు, సుకేష్, సదాశివ, రంగనాథ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చిరుత సంచరించిన ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ అధికారులు

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం కృష్ణాపురం, మారాల గ్రామాల సమీపంలోని పొలాల్లో చిరుత పులి కలకలం పై మీడియాలో ప్రసారమైన వార్త. వార్తకు స్పందించిన అధికారులు గ్రామానికి వెళ్లి పులి సంచరించిన ప్రాంతాన్ని సందర్శించి కృష్ణాపురం, మారాల గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని పులి జాడ తెలిసేంతవరకు ప్రతి ఒక్కరూ ఒంటరిగా కాకుండా ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లాలని రైతులకు,ప్రజలకు పోలీసులు సూచించారు.చిరుత పులి సంచరించిన విషయం నిజమా కాదా అన్న విషయాన్ని పూర్తిగా నిర్ధారణ చేసుకునేంత వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఎక్కడైనా అడవి జంతువులు కనిపించిన వెంటనే పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం ఎస్సై కృష్ణమూర్తి మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఐజాక్ ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లలితమ్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత ఉన్న అంగన్‌వాడి హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి : సిపిఎం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హత ఉన్న అంగనవాడి హెల్పర్లకు పదోన్నతి కల్పించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అంగన్వాడి వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు జిల్లా యూనియన్ ప్రతినిధులతో కలసి కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ కల్పించకుండానే ఐసిడిఎస్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడం సమంజసం కాదని, వెంటనే రద్దు చేయాలన్నారు. సంక్రాంతి పండుగ సెలవులు ఉన్న సందర్భంగా దరఖాస్తు చేసుకోవడానికి కూడా అధికారులు సమయం ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. వివిధ ప్రాజెక్టులలో 15 నుంచి 20 సంవత్సరాల పాటు పని చేస్తున్న హెల్పర్లు పదోన్నతి పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఈ నోటిఫికేషన్ రద్దుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. నోటిఫికేషన్ లో ధర్మవరం, చెన్నై కొత్తపల్లి, మడకశిర, పెనుకొండ ప్రాజెక్టులలో ఒక్కొక్కరు ఉన్నారన్నారు. అర్హత ఉండి ప్రమోషన్కు నోచుకోని వారు పలువురు ఉన్నారన్నారు. నోటిఫికేషన్ రద్దు చేసి అర్హులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు సుజాత, మంజుల, హెల్పర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**తనకల్లు, మేజర్ న్యూస్:** ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా తనకల్లు మండలం రైతు సంఘం నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శి చౌడప్ప యాదవ్ ఇక్బాల్ మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా వేమయ్య అడుగులు వేస్తున్నారు. ఆయన విద్యార్థి దశ నుండి అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజా సంఘాలను ప్రోత్సహిస్తూ కార్మిక కర్షక పేద నిరుపేద వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దశగా ఎన్నో పోరాటాలు చేస్తున్నారు. గూడు లేని నిరుపేదల కోసం అనేక పోరాటం చేసి జైలు జీవితం కూడా గడిపారు. అంతే కాకుండా గత పరిపాలనలో కరోనా సమయంలో పేదలకు సరైన వైద్యం లేదని అధికారులను నిలదీసినందుకు అక్రమ కేసులు బనాయించి జైలు జీవితం గడిపారు. ఎంతటి మహానుభా వుల్లో బాటలో నడ వడం మాకెంతో సంతోషంగా ఉందని పేదల కోసం ఆయన బాటలో మా ఊపిరి ఉన్నంతవరకు పయనిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఇక్బాల్, అధ్యక్షులు చౌడప్ప యాదవ్, నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, రామప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి పై అవగాహన ర్యాలీని యల్లనూరు మండలం తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారిణి డా.కీర్తన, డీపీఎంవో రామచంద్ర ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగులు, సిబ్బంది గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మనిషికి కుష్టు వ్యాధి సోకిందని ఎలా గుర్తించాలి... లక్షణాలు ఎలా ఉంటాయి... ఎలా అవగాహన కల్పించాలి అనే అంశాలపై ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు వైద్యులు అవగాహన కల్పించారు. వైద్యులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రంస్థులు లక్షణాలు కలిగిన వ్యక్తుల చర్మంమీద ఎర్రటి స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఒకటి కన్నా ఎక్కువగా ఉంటాయని, చర్మము నూనె పూసినట్లు నిగనిగ లాడుతూ ఉంటుందని, ఈ వ్యాధికు కారణమైన మైకో బ్యాక్టీరియా లేప్రా అనే బ్యాక్టీరియా మానవుడి శరీరం లోకి ప్రవేశించించిన తర్వాత 2 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల తరువాత బయట పడుతుందని తెలిపారు.వ్యాధి రాకుండా ప్రజలు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈనెల 20 నుండి ఫిబ్రవరి 2వరకు కుష్టు వ్యాధి పై ఇంటింటా సర్వేను పక్కాగా చేయాలని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో లక్ష్మీనారాయణ, హెల్త్ సూపర్ వైజర్లు రాము, విజయలక్ష్మి , హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఉరవకొండ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బీజేపీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్ జన్మదిన వేడుకలు గురువారం నగరంలోని ఆయన కార్యాలయంలో జరిగాయి. బీజేపీ నాయకులు,శ్రేయోభిలాషులు భారీగా తరలివచ్చి కొనకొండ్ల రాజేష్‌కు పుష్పగుచ్ఛాలు అందచేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కష్టం,లేదా సమస్యతో తనను ఆశ్రయించే వ్యక్తి ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడి అండగా నిలిచేవ్యక్తి కొనకొండ్ల రాజేష్ అని కొనియాడారు. బీజేపీ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆయన పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. కొనకొండ్ల రాజేష్‌కు శు భాకాంక్షలు తెలిపిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జోనల్ ఇన్‌చార్జ్, బీజేపీ నాయకులు ఆవుల చక్రధర్ యాదవ్, బీజేపీ నాయకులు బీజేపీ నాయకులు ఆశవాది రవికుమార్,బీజేపీ లక్ష్మి నారాయణ,వెంకటేష్ నాయక్, జానగాని కాటమయ్య, దినేష్ రెడ్డి,రమణ,రఘు, సూరి తదితరులు ఉన్నారు.

## అమ్మఒడి వృద్ధాశ్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ జన్మదిన వేడుకలు

### వృద్ధులకు అన్నదానం నిర్వహించిన సీపీఐ నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సీపీఐరాష్ట్ర కార్యదర్శి, అనంతపురము మాజీ శాసన సభ్యులు కె.రామకృష్ణ జన్మదిన వేడుకలను అనంతపురము రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని అమ్మఒడి వృద్ధాశ్రమంలో సీపీఐ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలసి సీపీఐ నాయకులు కేక్ కట్ చేసి రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు సీపీఐ నాయకులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థి దశలోని కమ్యూనిస్టు పార్టీ భావజాలంకు అకర్షితులై పార్టీలో చేరిన కె.రామకృష్ణ విద్యార్థి నాయకుడిగా, రైతు సంఘం నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. అనంతపురము శాసన సభ్యుడిగా రామకృష్ణ ఉన్న సమయంలో వేలాది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయించి పంపిణి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి, రామకృష్ణ, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి, గిరిజన సమైక్య నాయకులు రామాంజనేయులు, ఆకుతోటపల్లి శాఖ కార్యదర్శి జీ పి ఓబులేష్ , కౌలు రైతుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్ ,మహిళా సమైక్య నాయకురాలు ఈశ్వరమ్మ ,నాయకులు బలరాముడు ,రామాంజనేయులు, చెన్నయ్య ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను నెల రోజుల్లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో డిఎల్ఆర్సి జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లంతా లక్ష్యాలను చేరుకోవడం చాలా ముఖ్యమని, వెనుకబడిన వర్గాల, రైతులు, దళితులు, మహిళలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కలిగించామనేది ఆలోచించాలని, కొన్ని బ్యాంకులు ఒక్క రుణం కూడా మంజూరు చేయకపోవడం తగదన్నారు. బ్యాంకులకు లక్ష్యాలు ఉంటాయని, రుణాల మంజూరులో 100 శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా కింద ప్రతి బ్యాంకు రెండు రుణాలను ఖచ్చితంగా మంజూరు చేయాలని, అన్ని బ్యాంకులు నెలరోజుల్లోగా కేటాయించిన రుణాలను మంజూరు చేయాలన్నారు. సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్క బ్యాంకుల బ్రాంచ్ లకు కూడా లబ్ధిదారుల దరఖాస్తులను పంపించాలని, యు బి ఐ మంజూరు చేసిన అన్ని జెనరిక్ దుకాణాల రుణాలు.మండల సిహెచ్సి క్లస్టర్లు, జెనరిక్ దుకాణాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్, ఈ బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ కింద అర్హులైన వారందరికీ రుణాల మంజూరు చేయాలని ఆదేశించారు.జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశానికి సంబంధించి సంవత్సరానికి సరిపడే షెడ్యూల్ ను ముందుగానే తయారు చేయాలని ఎల్డిఎం ను ఆదేశించారు.ఈ కమిటీలో చేయాల్సిన పనులు, చేరుకోవాల్సిన లక్ష్యాలపై బ్యాంకర్లంతా ప్రత్యేక దృష్టి సారించాలి న్నారు.ఫైనాన్షియల్ లిటరసీ సెక్టార్లు, ఇతర పథకాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్టాండప్ ఇండియా, విద్య రుణాలు, వ్యవసాయ సదుపాయాలు, స్వానిధి, రివర్స్ రుణాలు, ఎంప్లాయిమెంట్ జనరేషన్ రుణాలు, పీఎంఈజీపి, విశ్వకర్మ, హార్టికల్చర్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల కోసం రుణాల మంజూరు, తదితర అన్ని రకాల పథకాల కింద పూర్తి స్థాయిలో లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రమణ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జెడి సెరికల్చర్ పద్మావతమ్మ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శుభ దాస్ సంబంధిత అధికారులు, ఏపీ జి, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఐఓబి, కర్ణాటక బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంబంధిత బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## గురుకుల పాఠశాలల

# భవనాల పరిశీలన

-మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

- బీసీ వెల్ఫేర్ మేనేజింగ్ డైరెక్టర్ దేవందర్ రెడ్డి.



**మడకశిర, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాలల భవనాలను గురువారం తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు బీసీ వెల్ఫేర్ ఎండి దేవందర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గుండుమల గ్రామంలో బాలుర గురుకుల పాఠశాలను మంజూరు చేసి, 80% భవననిర్మాణం పనులు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా గుడిబండ మండల కేంద్రంలో బాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేసి 80% భవనాలను నిర్మాణం పూర్తి చేశామన్నారు. అనంతరం 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాలను 5 సంవత్సరాల కాల వ్యవధిలో పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో స్థానిక మాజీ ఎమ్మెల్యే మామూళ్లను కాంట్రాక్టర్ లను బెదిరించ దంతో కాంట్రాక్టర్లు భవనాలను నిర్మించకుండా వదిలేయడం జరిగిందన్నారు .పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గత తెదేపా ప్రభుత్వం తో చర్చించి,, మంజూరు చేయించమన్నారు.కానీ గత వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్యే ఒక్కరోజు కూడా గురుకుల భవనాల నిర్మాణం వైపు కనీసం చూసిన పాపాన పోలేదని గుండుమల తిప్పేస్వామి తెలిపారు.అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాల భవనాలను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుండుమల పర్యటనకు వచ్చినపుడు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి సీఎం చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులకు గురుకుల పాఠశాలల భవనాలను పూర్తి చేయాలని ఆదేశించారని ఆయన తెలిపారు. అందులో భాగంగా గురువారం బీసీ వెల్ఫేర్ ఎండి దేవేందర్ రెడ్డి, ఎస్ ఈ శివకుమార్, ఈ ఈ రమణ రెడ్డి మరియు సంబంధిత అధికారులు కలిసి గురువారం గురుకుల పాఠశాల భవనాలను పరిశీలించి వెంటనే భవన నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, నాయకులు, జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను

# సత్వరమే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో జాతీయ రహదారులు,రైల్వేలు, రహదారుడు భవనాల శాఖ,అటవీ శాఖ, చిన్న నీటిపారుదల శాఖ అధికారులతో భూ సేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ716 జి అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను వారంలోపు పరిష్కరించాలన్నారు.భూ సమస్యపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు.
చాగలేరు గ్రామస్తులతో మాట్లాడి భూగర్భ మార్గాన్ని క్లియర్ చేయాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు.
ప్యాకేజీ 2,2.7 కి.మీ అటవీ భూమి పనుల పురోగతి అవసరం మరియు క్లియర్ చేయవలసిన మొత్తాన్ని స్కైనరైజ్ చేస్తుంది.
ముదిగుబ్బ తహశీల్దార్ లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ముందుగా ధరలను నిర్ణయించి జాబితాను సమర్పించాలని,లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలన్నారు.
ఎన్.హెచ్ 342:ప్యాకేజీ 1, ప్యాకేజీ 2 పైసమీక్షించి సంబంధిత అధికారులకు సూచనలు జేశారు.సమావేశంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, ఎన్హెచ్ పిడి అశోక్ రెడ్డి, డిఈ గిడ్డయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూసేకరణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-మున్సిపల్ కమిషనర్

**ధర్మవరం మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ స్కూల్ మైదానమునందు సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మైదానంలో పేరుకుపోయిన చెత్త ను మంత్రివర్యులు సత్యకుమార్ ఆదేశాల మేరకు బిజెపి నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి చెత్తను తొలగించి మైదానం ను శుభ్రపరిచారు.మన పరిసరాలను మనమే శుభ్రపరుచుకోవాలని, స్వచ్ఛ ధర్మవరం కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మైదానం ను శు భ్రపరిచినందుకు క్రీడాకారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజల కు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన మున్సిపాలిటీ సిబ్బందికి,పోలీస్ సిబ్బందికి,ఐ.సి.డి.యస్ సిబ్బందికి అగ్రికల్చర్ సిబ్బందికి మంత్రి తరుపున బిజెపి నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో



మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారు,బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి,శ్యామరావు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు,, కొండమీద రాయుడు,నాగభూషణం, జూటూరు వెంకటేష్, మంజునాథ్, మహేష్, నబిరసూల్,సోమ్లా నాయక్, మిర్యాల అంజి, రాధమ్మ, శారదమ్మ,ఈశ్వర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో ఏకాగ్రత ఉంటే ప్రమాదాలకు అవకాశం ఉండదు

### - టూ టౌన్ సీఐ రెడ్డప్ప

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విధుల యందు ప్రతి డ్రైవరు ఏకాగ్రతను ఉంచినట్లయితే ప్రమాదాలకు అవకాశం ఉండదని టూ టౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసం ఉత్సవాల కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు రోడ్డు భద్రత మాసొస్తవాల పట్ల పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు నియమ నిబంధనలు కూడా తెలపడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం లేకుండా సురక్షితమైన ప్రయాణమును చేసినప్పుడే ప్రయాణికులకు ఆర్టీసీ సంస్థ మీద పూర్తి నమ్మకం ఉంటుందని తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లో మాట్లాడడం పూర్తిగా మానివేయాలని, అదేవిధంగా విధులకు చేరేటప్పుడు తాము ప్రయాణించే టూ వీలర్ లో కూడా అతి జాగ్రత్తగా ప్రయాణించి సరి అయిన సమయంలో విధులకు చేరాలని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులలో ప్రమాదాలు అతి తక్కువ శాతం జరుగుతున్నాయని, రోడ్డు వైపు ఎంతోమంది అవగాహన లేని వారు కూడా వస్తుంటారని అలాంటప్పుడు మనం మరింత జాగ్రత్తతో డ్రైవింగ్ చేయాలని వారు సూచించారు. తదుపరి డ్రైవర్ల యొక్క అనుమానాలను కూడా వారు నివృత్తి చేశారు. తదుపరి డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ మన ధర్మవరం డిపో ప్రమాద రహిత డిపోగా కృషి చేసేందుకు డ్రైవర్ల అందరూ కూడా సమన్వయంతో, ఐక్యమత్యంతో, పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. విధులలో చేరేటప్పుడు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. కుటుంబ సమస్యలను దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేస్తే అనుకోని ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రమాదాలు చెప్పి రావని, ప్రమాదాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత డ్రైవర్ల దేనిని తెలిపారు. ఇందుకు కుటుంబ సభ్యులు కూడా సహకరించినప్పుడే పూర్తి దశలో విధులు నిర్వర్తించే అవకాశం ఉందని తెలిపారు. డ్రైవింగ్ లో, రోడ్డు భద్రత విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్, గ్యారేజ్ సూపర్వైజర్, ఆర్టీసీ ఉద్యోగులు 45 మంది పాల్గొన్నారు.



## కంది కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

### -ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రైతులు పండించిన కంది పంటకు కనీస గిట్టుబాటు ధరతో పాటు రూ.2వేలు భోనస్ ప్రకటించి .. జిల్లాలో ప్రభుత్వమే కంది కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకోవా లని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల ఎకరాల్లో రైతులు కంది పంట సాగు చేశారని, ప్రస్తుతం పంట కోతకు వచ్చిందని, అయితే కంది పంట గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల్ని ఆదుకోవాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే నిర్లక్ష్యం చేస్తే రైతులు ధర దళారుల చేతిలో మోసపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే కంది కొనుగోలులో వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి కంది పంట ధరను దారుణంగా తగ్గించారన్నారు. కంది పంట సాగు చేసిన రైతులు నష్టాల పాలవుతున్నారని, ప్రభుత్వం రైతులకు కంది మద్దతు కాకుండా అదనంగా బోనస్ రూ.2వేలు జమచేసి రూ 9,550 కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# పడేసిన మందులు

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు









**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గురువారం రాత్రి రెండు సెలైన్ బాటల్ల ను సిబ్బంది నిర్లక్ష్యంతో పడవేశారు. వారి నిర్లక్ష్యానికి అడ్డు అదుపు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని క్యాజువాలిటీకి అత్యంత సమీపంలో చెట్టు వద్ద రెండు సెలైన్ బాటలను పడేశారు. వాటికి సంబంధించి ఎవరు పట్టించుకోకపోవడంతో అవి ఎవరికి సంబంధించినవి అనే ప్రశ్న లేవనెత్తుతున్నారు.

గత నెలలో నగర శివారులో వందల బాటిళ్లు పడవేసిన సంఘటన మరిచిపోక ముందే నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీకి అత్యంత సమీపంలో ఇలా పడవేసి ఉండడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో బ్రతికున్న వ్యక్తిని మృతి చెందినట్లు నివేదికలో అందించిన సంఘటన చోటుచేసుకుంది. వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ కరువైంది**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులు ఇతర వ్యవహారాలు అత్యంత దారుణంగా నిర్లక్ష్యంగా ఎక్కడికక్కడ పడవస్తున్నారని తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు కరువవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. కార్యాలయాలకే పరిమితమవుతున్న అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని కోరుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు విధులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా వాటిని నీరుగారుస్తున్న అధికార యంత్రాంగం ప కూడా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఉండదని కోరుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న వారిని అండదండలుగా వ్యవహరిస్తూ ఆసుపత్రిని అభాసుపాలు చేస్తున్నారు. కొందరు దుష్టశక్తులు ఆసుపత్రిలోకి ప్రవేశించి దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఇజితిమా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

### కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ





**నార్పల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో దాదాపు 18 ఎకరాల విస్తీర్ణంలో 12 సంవత్సరాల అనంతరం ఈనెల 18, 19 తేదీలలో ముస్లిం,మైనార్టీ సోదరులు ఎర్పాటు చేస్తున్న ఇజితిమా ఏర్పాట్లను శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముస్లిం,మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామినిచ్చారు. ఇజితిమా ఎర్పాట్లకు కూటమి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలియజేశారు. ఇజితిమా కార్యక్రమంలో 25 నుండి 30 వేల మంది పాల్గొంటారని తెలియజేశారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. 120 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇజితిమా ప్రారంభానికి ముందు, పూర్తయిన తర్వాత పారిశుద్ధ్య కార్మికులుతో పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఇజితిమా ప్రార్థనలో పాల్గొనే వికలాంగులు, వృద్ధుల కోసం వీలు ఛైర్లు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. అవసరం ఉన్న ప్రతి చోట తాత్కాలిక విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఇజితిమా చివరి రోజు జరుగు సామూహిక వివాహాలకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇజితిమా కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం పకడ్బందీగా చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్నాగప్ప,ఆకుల ఆంజనేయులు, మడుగుపల్లి జీసి బాబు,ఆకుల విజయ్ కుమార్ బాబు, సాగునీటి సంఘం అధ్యక్షులు అలం నాగార్జున, గవ్వల పరంధామ,పొన్నతోట వనజాక్షి,శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్,అధికారులు శ్రీనివాసమూర్తి,ఎంపీడీఓ గంగావతి,ఈఓఆర్డీ శైలజ రాణి,సెక్రటరీ శ్యామల,వీఆర్ఓ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల వ్యాస రచన పోటీలు మొదటి బహుమతి పొందిన విజయసాయి కుమార్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధాత్మిక పీటం పిటా పురం అనుబంధ సంస్థ డా.ఉమర్ ఆలీషా సాహితి సమితి భీమవరం నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల వ్యాసరచన పోటి (ఆలీషా రచనలు బర్షిని దేవి పద్య కావ్యం) లలో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్ర స్థాయిలో 250 మందికి పైగా పాల్గొనగా అనంత పురం కు చెందినా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్‌కు మొదటి బహు మతి లబించినది అని ఆ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు టి.మురళీకృష్ణ తెలిపారు. జనవరి 23వ తేది భీమవరం లో నిర్వహిం చబడు సాహిత్య సభలో డా.ఉమర్ ఆలీషా చేతుల మీదుగా జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందుకోన్నున్నారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అద్య క్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ అనంతపురం ఉమర్ ఆలీషా సాహితి సమితి జిల్లా అద్యక్షులు రియజుద్దిన్ ప్రోత్సాహంతో, సహకారంతో ఈ బహుమతి లభించిందని అంతే కాకుండా అనంతపురం శాఖ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని ఆయన తెలిపారు.




డా|| ఉమర్ ఆలీషా సాహితీ సమితి
19-22-6, ... భీమవరం - 534201
... 533 450
25
తే. 9/01/2025

### తాడిపత్రి అర్బన్ సీఐకి

# ఓ వ్యక్తికి మధ్య రగడ రగడ

**-జేసీ ప్రభాకర్ రెడ్డి ఫోన్ నెంబర్ కావాలంటూ సీఐ కి ఫోన్**

**-నేనేం నీ సర్వెంట్ ను కాదంటూ బదులిచ్చిన సీఐ**

**-ఇద్దరి మధ్య సంభాషణ ఆడియో రికార్డ్ బూతులతో వైరల్**

**- విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి అర్బన్ సీఐ కి,ఓ వ్యక్తి మధ్య సాగిన సంభాషణ గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. వేరేవాళ్లతో ఫోన్ చేయించి జేసీ ప్రభాకర్ రెడ్డి తనను బెదిరిస్తున్నాడు అంటూ రాంపులయ్య అనే వ్యక్తి తనకు జేసీ ఫోన్ నంబర్ కావాలంటూ సీఐ సాయిప్రసాద్ ను అడగడంతో ఇద్దరి మధ్య మాటామాట పెరిగిపోయింది. చివరకు వీరి మధ్య సంభాషణ అసభ్యపదజాలంతో దూషించుకోవడం వరకు వెల్లింది. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఆశ్చర్యానికి గురి చేసింది. జేసీ ప్రభాకర్ రెడ్డితనను వేరే వాళ్లతో ఫోన్ చేయించి బెదిరిస్తున్నాడని, జేసీ ప్రభాకర్ రెడ్డి ఫోన్ నంబర్ కావాలని రాం పుల్లయ్య అనే వ్యక్తిసీఐ సాయిప్రసాద్ ని అడిగాడు, అయితే నేను నీకింద సర్వెంట్ ను కాదు అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఫోన్ నంబర్నేనెందుకు ఇవ్వాలంటూ రాం పుల్లయ్యను గద్దించారు. సీఐదీంతో రాంపుల్లయ్య కూడా రెచ్చిపోయారు.. దీంతో సీఐ,రాంపులయ్య మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.ఒకరినొకరు బూతులు తిట్టుకున్నారు రాం పుల్లయ్య, సీఐ సాయిప్రసాద్ అక్కడితో ఆకుండా లైవ్ లొకేషన్ పెట్టు అక్కడికేవస్తా అక్కడే తేల్చుకుంటాను అంటూ.. ఇద్దరి మధ్య సవాళ్లకు ప్రతి సవాళ్లపర్వం గా సాగింది.మొత్తానికి సీఐ సాయి ప్రసాద్ కి రాంపుల్లయ్య మధ్య జరిగిన సంభాషణ ఆడియో వైరల్అవ్వడంతో జిల్లా ఎస్పీ జగదీష్ విచారణకు ఆదేశించారు.

### అనంత మిత్ర భూముల రీసర్వే సమస్యల

# ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

**సచివాలయాలలో, మీ సేవలను ప్రతి ఒక్కరైతు వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని భూముల రిసర్వే సమస్యల అంశంపై సర్వే శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగు చేస్తున్న రైతులు,భూమి పొందిన రైతులు అందరూ మీ సచివాలయ పరిధిలో వివిధ సేవలు ప్రభుత్వం అందుబాటులో పెట్టారని, మీకు ఏ విధమైన సమస్యలున్న సచివాలయాల్లోని మీసేవ ద్వారా అప్లై చేసుకోవాలని తద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మండలం. యనమకూరు గ్రామం చెందిన నారాయణస్వామి 47 బి సర్వేనెంబర్ కు చెందిన 2.87 సెంట్ల భూమి 1962 నుండి మా తండ్రి ఆధీనంలో ఉండేదని 1995 లో ఉపాధి కోసం బెంగళూరు ప్రాంతాలకు వెళ్లడం జరిగిందని 2014 లో మా భూమిని వేరొకరి పేరు పైన పాస్ బుక్కు చేపించుకోవడం జరిగిందని ఈ విషయం కలెక్టర్ ఆఫీసు నందు గతంలో చాలాసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంతవరకు స్పందించలేదని తెలిపారు. డి ఫామ్ పట్టా గతంలో జరిగిన గ్రామ గొడవల్లో పోయిందని, దీనిపై బ్యాంకు నుండి రుణం తీసుకోవడం జరిగిందని రుణం కు సంబంధించిన డాక్యుమెంట్స్ తమ వద్ద ఉన్నాయని దీనికి సరైన పరిష్కారం ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ని కోరారు. దీనికి సంబంధించి కలెక్టర్ స్పందిస్తూ మీ దగ్గర పట్టా లేని కారణంగా అధికారులు దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయారని దీనికి సంబంధించి మీ దగ్గర ఉన్నటువంటి ఆధారాలను తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సందర్భంగా కలెక్టర్ ప్రతి రైతు కూడా భూములకు సంబంధించిన పత్రాలను భద్రపరుచుకునే విధంగా ఉండాలని,కుటుంబ సభ్యులలో ముఖమైన వ్యక్తుల ద్వారా భద్రపరచుకునే విధంగా కూడా చూడాలని తెలిపారు. కంబదూరు మండలం మల్లెనీ పల్లె నుండి రామాంజనేయులు తమ భూమిని నాగన్న, హనుమంతప్ప ఎకరా భూమిని ఆక్రమించారని మాకు న్యాయం చేసే విధంగా చూడాలని అలాగే పొలం కు వెళ్ళుటకు దారి లేక ఇబ్బంది పడుతున్నామని కూడా పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ ని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ మీరు తెలియజేసిన విషయాన్ని ఫోన్ నెంబర్ నమోదు చేయడం జరిగిందని దీనిపై వెంటనే తహసిల్దార్ , ఆర్డీవోలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం మీ భూమిని ఇప్పించేందుకు కృషి చేస్తామని అలాగే రోడ్డుకు సంబంధించిన విషయాన్ని కూడా తాసిల్దార్ పరిశీలించి నాకు చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల రైతుల, ప్రజల నుండి 12 ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని ఏ రైతు భూ సమస్యలతో ఇబ్బంది పడకుండా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సర్వే, రెవెన్యూ శాఖ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్ల నాయక్, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.